RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి115 పేజీలు 04 గురువారం09అక్టోబర్2025

# బీసీ రిజర్వేషన్ల విచారణ వాయిదా..

మన సాక్షి గొంతుక డెస్క్ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల విచారణ రేపటికి వాయిదా పడింది. ఇవాళ ఇరు వర్గాల వాదనలు జరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై పిటిషనర్ స్టే కోరారు.అయితే, స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది.ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. “దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లును సమర్థించాయి.చివరకు విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది




# జగన్ ఇంటికి డీఎస్సీ అభ్యర్థులు..!





మన సాక్షి గొంతుక డెస్క్ గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసీపీ అధినేత వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయం కమ్ ఇంటి వద్ద ఇవాళ భారీగా డీఎస్సీ అభ్యర్థులు తరలివచ్చారు.దీంతో జగన్ బయటికి వచ్చారు. డీఎస్సీ అభ్యర్థులను కలిశారు. పరీక్షల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని డీఎస్సీ అభ్యర్థులు చేసిన ఆరోపణలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా జగన్ తమకు న్యాయం జరిగేలా చూడాలని అభ్యర్థులు ఆయన్ను కోరారు. దీంతో సానుకూలంగా స్పందించి జగన్.. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చి పంపారు.



# మొట్ట మొదటి డిజిటల్ ఎయిర్‌పోర్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తి డిజిటల్ విమానాశ్రయమైన నవీ ముంబై అంతర్జాతీయ ఎయిర్ పోర్టును ప్రధాని మోడీ ప్రారంభించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు, మహారాష్ట్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహొల్‌తో కలిసి బుధవారం (అక్టోబర్ 8) నవీ ముంబై ఎయిర్ పోర్ట్ ఫస్ట్ ఫేజ్‌ను ఓపెనింగ్ చేశారు.

# నామినేషన్లకు సిద్ధంకండి



మన సాక్షి గొంతుక డెస్క్ షెడ్యూల్ ప్రకారం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనిఅన్నారు.ఆశావహులందరూ రేపటినుంచే నామినేషన్లు వేసుకోవచ్చు అని చెప్పారు. కాంగ్రెస్ జిల్లాల అధ్యక్షులంతా కాంగ్రెస్ శ్రేణుల చేత నామినేషన్లు వేయించాలని మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. ఏం జరిగినా ముందుకు పోతామని ప్రకటించారు. వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.




# టి-ఫైబర్‌కు జాతీయ గుర్తింపు

మన సాక్షి గొంతుక డెస్క్ టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025లో టి-ఫైబర్ పైలట్ విలేజెస్ డిజిటల్ ఇన్ క్లూజన్ విజయానికి ప్రశంసలు పొందాయి.కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ చొరవను “ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్” గా అభివర్ణించారు.


# నేడే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లు



# ముగిసిన మంత్రుల వివాదం

మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చారు. ఈ సమావేశంలో మంత్రి అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు

మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొలివిడత జరిగే మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్లు జారీ కానున్నాయి. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో, రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీపై అప్పటికప్పుడు స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్లు జారీ చేసేందుకు ఆటంకం లేకుండా పోయింది. దీంతో గురువారం.. తొలిదశలో ఎన్నికలు జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లాల వారీగా అధికారులు ఎక్కడికక్కడ నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులు అంటే అంత అలుసా చులకన?




మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పారిశ్రమ కార్మికుల ఏరియా.లాభాల వాటా చెల్లించడానికి ఇంతగా ఆలస్యం ఎందుకు?చైర్మన్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డివిజన్ స్థాయి అధికారులు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టి యు సీఐ )ఆధ్వర్యంలో ఆర్ జీవన్ పర్సనల్ మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన లాభాల వాటా 5500 నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు అందలేదు. ఆర్ జీవన్ సి ఎస్ పి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం అత్యంత చులకనగా చూస్తున్న పరిస్థితి ఉన్నది. 800 కోట్లకు పైగా లాభాల వాటాను పర్మినెంట్ కార్మికులకు గత నెల 30వ తేదీన చెల్లించి, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 15 కోట్లకు పైగా ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. దసరా సందర్భంగా వస్తాయనకున్న లాభాల వాటా నేటికీ అందకపోవడం సింగరేణి యాజమాన్యం డివిజన్ స్థాయి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నది. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను అవమానపరుస్తుంది. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన 5500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



# బిఆర్ఎస్ జోరు ప్రచారం

మన సాక్షి గొంతుక గోదావరిఖని పెద్దపల్లి జిల్లా.అంతర్గాం మండలం పరిధిలోని అక్కెన్‌పల్లి గ్రామంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తరఫున ప్రచార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు కౌశిక హరన్న పాల్గొన్నారు.గ్రామ ప్రజలనుద్దేశించి కౌశిక హరన్న ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పార్టీకి తమ మద్దతును తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నేతలు ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.



## ఆటో యూనియన్‌ను సందర్శించిన

# మనాలి ఠాకూర్

మన సాక్షి గొంతు గోదావరిపెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ బుధవారం బసంత్ నగర్ ఆటో యూనియన్ను సందర్శించారు. అక్కడ ఆటో డ్రైవర్లు, ప్రయాణికులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, సౌకర్యాల కొరతలపై సమగ్ర అవగాహన పొందిన మనాలి ఠాకూర్ అన్ని సమస్యలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆమె ఆటో డ్రైవర్ల కష్టాలను అర్థం చేసుకుని, వారి జీవన స్థాయిని మెరుగుపరచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.




# విద్యార్థి దశలో ఆటలు ఎంతో ముఖ్యం: కేఎల్ఆర్

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు మానసికంగా ధృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయం దగ్గర జరుగుతున్న 12వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.చిన్నారులు ఉత్సాహంగా స్కేట్స్ తో పరుగులు తీశారు. క్రీడల్లో గెలవాలన్న తపన, పట్టుదల, ఏకాగ్రత జీవితంలోనూ ముఖ్యమన్నారు.చదువుతోపాటు నేటి యువతరానికి ఆటలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్న అన్నారు. ప్రతీ బడిలో ఆటస్థలం ఉండేలా చూడాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తుందని గుర్తు చేశారు.ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ చిన్న, పెద్ద తేడా లేకుండా వ్యాయమం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, స్కేటింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన.. జడ్పిటిసి అభ్యర్థి కుండే వెంకటేష్

### బిజెపి పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా కుండే వెంకటేష్



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలము పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ, కుండే వెంకటేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని జడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించినందుకు.. ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాముల యాదవ్, మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు జరిగింది

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన.. గణపురం మహేందర్ ముదిరాజ్

### పెద్దపులి నాగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి.. గణపురం మహేందర్ ముదిరాజ్



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన గణపురం మహేందర్ ముదిరాజ్.. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా.. మండల కేంద్రంలో.. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులతోపాటు మండల నాయకులు యువకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రజలు ఆశీర్వదిస్తే.. ప్రజలకు మళ్లీ

# సేవ చేసుకుంటా..



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఆశీర్వదించి 5 సంవత్సరాలు గ్రామ ప్రజలకి సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఉమ్మడి గ్రామపంచాయతీ లో.. ఉన్నప్పుడు కానీ అభివృద్ధి పనులు.. గ్రామపంచాయతీ గా మారిన వెంటనే.. 25 లక్షల రూపాయల తో గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మించడం, సిసి రోడ్డు 32 లక్షలు, సిసి రోడ్ మరియు డ్రైనేజీ లకు 72 లక్షలు, స్మశాన వాటికకు మరియు బోరు వేయించుటకు 25 లక్షల రూపాయలు, గ్రామంలో డంపింగ్ యార్డ్ కోసం ?3 లక్షలు, రేషన్ 5 సంవత్సరాలు ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు.. ఎన్టీఆర్ తండా సిసి రోడ్ డ్రైనేజీ లకు 30 లక్షలు, బీటీ రోడ్డు పెద్దపులి నాగారం నుండి పడమటి తండా వరకు ఒక కోటి 12 లక్షల రూపాయల తో రోడ్డు, బోర్లు మోటార్స్ ట్రాన్స్ఫార్మర్స్ లకు 5 లక్షలు, ప్రతి సంవత్సరం బోనాలకు లైటింగ్ కోసం 3 లక్షలు, గ్రామంలో సొంత ఖర్చుతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడంతో పాటు వివిధ. అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం గ్రామ ప్రజలు కల్పించడం జరిగింది

## గ్రామ సర్పంచ్ గా మరొక్కసారి అవకాశం ఇస్తే..

# చేయబోయే పథకాలు

గ్రామంలో ప్రతి సంవత్సరం ఇంటి టాక్స్ ఫ్రీగా అందజేయడం, గ్రామంలో మిగిలిపోయిన డ్రైనేజ్ సమస్యలు మిగతా సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తా, గ్రామంలో విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా, ఇంట్లో పెద్దదిక్కును కోల్పోయిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, ప్రస్తుతం కొనసాగుతున్న వాటర్ ఫిల్టర్ నిరంతర గా నడిపే విధంగా కృషి చేస్తానని.. పడమటి తండా సర్పంచ్ అభ్యర్థి సభావ లింగ్యా నాయక్ తెలియజేశారు

## ఎం సి ఎం సి మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన

# ఎన్నికల అధికారి కర్ణన్.....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 8 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ విభాగంలో ఎంసీఎంసీ మీడియా కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ప్రారంభించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీలు ప్రచార ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఆయన అన్ని పార్టీలకు స్పష్టం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పి ఆర్ ఓ దశరథం మరియు జిహెచ్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గెలుపు ఏ పార్టీని వరిస్తుంది...?




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 8 హైదరాబాద్ త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ రసవత్తరంగా మారనుంది. జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్ర రాజకీయాలను శాసించనుందా అంటే రాష్ట్రవ్యాప్తంగా అవుననే సమాధానం వస్తుంది కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు విసిగిపోయారని 6 గ్యారంటీల అమలులో విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ ప్రచారం చేస్తుండగా భారతీయ రాష్ట్ర సమితి గడచిన 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని దోచుకున్నారని రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని దాన్ని ప్రజాపాలనలో చక్క దిద్దుతున్నామని కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈ రెండు పార్టీలే కాదు భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఈ పార్టీలు జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేయలేదని అది బిజెపి తోనే సాధ్యమని కమల నాధులు ప్రచారం చేస్తున్నారు. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల నాడి రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి రెండో విజయం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోందని 2009లో నియోజకవర్గం ఏర్పడిన మొదటిసారి కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపు పొందింది. ఆనాడు కాంగ్రెస్ నుంచి పీ జనార్ధన్ రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి విజయం సాధించారు. అయితే ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్రమంగా పట్టు నిలుపుకోలేక పోయింది. మాగంటి గోపీనాథ్ విజయపరంపర కొనసాగించారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి.






మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ జై రామ్,ప్రధాన కార్యదర్శి ఎం భారతి మాట్లాడుతూ గత 20నెలల నుండి12వేలమందిరాష్ట్రవ్యాప్తంగా రిటైర్మెంట్ అయ్యారని,వారికి వెంటనే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20 నెలల అయినప్పటికీ నేటికీ అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ వస్తాయి అనే ఉద్దేశంతో పిల్లల పెండ్లి కోసం,ఇంటి నిర్మాణాల కోసం ఇతరత్రా అనేక విధాలుగా వేరేచోట అప్పులు తెచ్చి ఇబ్బంది పడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక చాలామంది ఆర్థిక బాధలతో చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ బెనిఫిట్స్ కమిటేషన్,గ్రాటివిటీ,జిపిఎఫ్,ఈ ఎల్ ఎన్కాష్మెంట్,పిఆర్సి ఏరియాస్ మొదలగున్నవి రిటైర్మెంట్ అయిన మరుసటి నెల వెంటనే ఇస్తారని, కానీ నేటికీ అవి పెన్షనర్ల ఖాతాలో జమకాలేదని వారు వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నెలకు 700 కోట్లు పెండింగ్ బిల్లులు కోసం విడుదల చేస్తామని చెబుతుందని, వాటిలో సగభాగం 300 కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద తక్షణమే విడుదల చేసి ఏకకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్ అందే విధంగా కృషి చేయాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రికి,ఆర్థిక మంత్రికి,రాష్ట్ర మంత్రులకి విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లకు వినత పత్రం సమర్పించామని,భవిష్యత్తులో ప్రభుత్వం స్పందించకపోతే ఇందిరా పార్క్ వద్ద నిరసన తెలుపుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం రామారావు, అంబటి శాంతయ్య,ఎస్ సత్యనారాయణ,డి లక్ష్మయ్య, సాగర్,పీవీనాగేందర్,ముత్యం,రామకోటేశ్వరరావు,మహేందర్,భద్రయ్య,శ్రీనివాస్,ఆచార్యులు, గోవిందరావు,రామచంద్రరావు, కృష్ణారావు,సుధాకర్,లక్ష్మీ నారాయణ,కిషన్ రావు,కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మీరఖాన్పేట్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం మీరఖాన్పేట్ గ్రామంలో "గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు" కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పాల్గొన్నారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.సబితా పేర్కొన్నారు ుꣳ "ఈ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఇచ్చిన 420 హామీలలో ఒక్కటీ అమలు కాలేదు. గత ప్రభుత్వ పథకాలదే ప్రజలకు ఇప్పటికీ లబ్ధి. అబద్ధాలతో రోజులు గడిపే ప్రభుత్వమిది" అని అన్నారు.ఆమె ఉదాహరణగా వివరించార మహిళలు ఇప్పటికీ గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలనే ధరించి స్వాగతం పలికారని, అలాగే దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు తమ కారు ద్వారా ప్రతిరోజు ఆదాయం వెయ్యి రూపాయల ఆదాయం పొందుతున్నానని లబ్ధిదారుడు సబితమ్మతో పేర్కొన్నాడు.ꣳ "ఇలాంటి పథకాలే ప్రజలకు నిజమైన మేలు చేశాయి.కానీ ఈ ప్రభుత్వం కొత్తగా ఏం చేసింది?" అని ఆమె ప్రశ్నించారు.అదేవిధంగా, రెండు మూడు రోజుల కిందట వచ్చి ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ని ఉద్దేశిస్తూ సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు ుꣳ "మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ? ఫ్యూచర్ సిటీ పక్కనే ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణం ఎందుకు నిలిపివేశారు?ఆ కాలేజ్ ఏర్పడితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని, ప్రజలకు వైద్య పరంగా ఎంతో మేలు కలిగేది. కానీ దానిని కూడా రద్దు చేశారు," అని ఆమె వ్యాఖ్యానించారు.మీరఖాన్పేట్ ప్రధాన రహదారి విషయంలో కూడా ఆమె ప్రభుత్వం వైఖరిని ప్రశ్నించారుꣳ "కేసీఆర్ హయాంలో ఫార్మసిటీ రోడ్డు 75 శాతం పూర్తయింది.మిగిలిన 25 శాతం ఎందుకు పూర్తి చేయడం లేదు?ఫోర్త్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగమైన ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?" అని ఘాటుగా స్పందించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మా మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మధిరలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధిర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు మండలాలకు (మధిర, ఎర్రుపాలెం,బోనకల్) సంబంధించిన ఎంపీటీసీ%-%జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, లాజిస్టికల్ సదుపాయాలపై అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత విభాగాల మధ్య సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రంలో పరిశుభ్రత, విద్యుత్ సదుపాయాలు, పార్కింగ్ వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ,అదనపు పోలీస్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య,ఆర్డీవో నరసింహారావు,మధిర తహసిల్దార్ రాళ్లబండి రాంబాబు,రూరల్ సీఐ మధు,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారిని బీసీ జాతి క్షమించదు




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 8 హైదరాబాద్ నాడు బీసీ మండల్ కమిషన్ సిపారసులను అడ్డుకున్న అగ్రవర్ణ హిందూ ఫాసిస్ట్ శక్తులే నేడు బీసీ రిజర్వేషన్లు కూడా అడ్డుకుంటున్నాయని వారిని బీసీ జాతి క్షమించదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ నాయుడు వ్యాఖ్యానించారు.హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో నిండా పది శాతం లేని అగ్రవర్ణాల వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించి 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను ఇస్తుంటే.... బీసీలు ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తారనే భయంతో బిజెపి కుల గణన జరపనంటోందని, ఆయన అభిప్రాయపడ్డారు.బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఒక వర్గం వారు సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీంకోర్టు ఇట్టి కేసును డిస్మిస్ చేసింది అని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి కొంత ఊరట లభించే విషయం అని స్థానిక సంస్థల ఎన్నికలు మరో నెల రోజులు ఆపాలని గవర్నర్ కు పంపిన బిల్లులు మూడు నెలలు గడిస్తే అవి ఆమోదం పొందినట్లు అవుతుందని ఆ బిల్లుల ప్రకారం ఎన్నికలు నిర్వహించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పట్టుదలతో ఉన్న పక్షంలో అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకునే గడువు వరకు వేచి ఉంటే బాగుంటుందని పెండింగ్ బిల్లులపై రాష్ట్రపతి గవర్నర్లు మూడు నెలల్లోగా తప్పనిసరిగా నిర్ణయం చేసుకోవాల్సి ఉంటుందని లేదంటే అవి ఆమోదం పొందినట్లు భావించాలని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.

## ఉర్దూ పాఠశాలలో అదనపు వసతులను సమకూర్చిన కెఎన్ఎ ఫౌండేషన్

### లాంఛనంగా ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో కెఎన్ఎ ఫౌండేషన్ వారి సౌజన్యంతో అదనపు వసతులను కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు ముఖ్య అతిథిగా హాజరై 126 మంది విద్యార్థులకు అవసరమగు రూ. 6 లక్షలతో కూడిన మౌలిక వసతులను లాంఛనంగా ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ఆస్మా నిక్కత్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా నూతన ఐదు మూత్రశాలలు, ఒకటవ తరగతి గది నిర్మాణం, ఐదు తరగతులకు విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేశామని ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ తెలియజేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల నుండే ప్రారంభం అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల పనితీరు బాగుందని కితాబు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయురాలు నౌషీన్ సుల్తానా ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున ఫౌండేషన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నార్సింగి ఏసిపి వెంకటరమణ గౌడ్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తహసీల్దార్ సురేందర్, ఎంఈఓ సయ్యద్ అక్బర్, సీపీఎస్ జిల్లా ప్రెసిడెంట్ తాహేర్ అలీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జిల్లా పాత్రికేయులు సలీం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరళ, గౌస్, రఫీక్, ఉపాధ్యాయులు అర్షియ, ధనలక్ష్మి, సాలెహ పాల్గొన్నారు.



## కెసిఆర్ కెటిర్ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్మధిర మండలంలో దెందుకూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేసి పది సంవత్సరాలు అధికారాన్ని అనుభవించిన కెసిఆర్,కేటీర్ ఈరోజు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తాం అని చెప్పి రైతులను మోసం చేసింది. దళితుడిని సీఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని,కేజీ టు పీజీ ఉచిత విద్య అందరికీ అందేలా చేస్తామని,ప్రతి ఇంటికి దళిత బంధు ఇస్తామని,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, రైతులకు యూరియా ఉచితంగా ఇస్తామని,అర్హులందరికీ డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని,బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పి,కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేడు మాట్లాడుతున్న దగా కోరు మాటలు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది..ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్త,సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మండల కిసాన్ సెల్లార్ దీక్ష దుంప వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం,కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు,నిడమనూరు వంశీకృష్ణ,ఆవుల కిరణ్,సంపసాల రామకృష్ణ,ఐటం ప్రసాద్,కర్లపూడి వాసు,పగిడిపల్లి దేవిడ్,కరివేద సుధాకర్,తన్నీరు రామకృష్ణ మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 27వ రోజు కొనసాగుతున్న డైలీ వేజ్ వర్కర్ల నిరావాదిక సమ్మె




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకై బుధవారం మధిర ఎస్టి గర్ల్స్ హాస్టల్ ముందు ఎస్టి గర్ల్స్,ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు 27వ రోజు నిరవాదిక సమ్మె ను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలి,టైం స్కేల్ పెంచాలి,ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిటెడ్ ప్రకారం జీతాలు చెల్లించాలి, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి,పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలి అని,పలు డిమాండ్లతో కూడిన నిరావధిక సమ్మెను చేపట్టాం.మా డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఈరోజు నుండి హాస్టల్లో వంట బంద్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.పద్మ,ఈ శాంత,పి మరియమ్మ,భారతి, సలీమా,ఆర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం .ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,సోలిపేట అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు జాలకృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ.ఎల్ ఆర్ కిషన్ గౌడ్,జాల చంద్రమౌళి,ఆవుల రవీందర్, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు చేపొంగి ప్రవీణ్, మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,చేపంగి జంగయ్య,నందిగామ కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెల రాజశేఖర్,కృష్ణారెడ్డి,రత్నం, చేపండి జంగయ్య,మల్లేష్,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మహేశ్వరం మండల సీనియర్ నాయకులు,మార్కెట్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సీ/బీసీ సెల్ నాయకులు,మైనార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు.

# అక్రమ బదిలీలు ఆపాలి




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 8 చేగుంట మండలం వడియారం గ్రామ శివారులోని అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికులు సమ్మెబాట పట్టారు, స్థానికంగా పర్మినెంట్ అయిన 69 మంది కార్మికుల అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, యాజమాన్య మొండి వైఖరి విడనాడాలని, డిమాండ్ చేస్తూ నేడు రెండవ రోజు వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు, సమ్మె చేపడుతున్న కార్మికులకు భారతీయ మజ్దూర్ సంగ్ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్లు సంఘీభావం తెలిపారు, పరిశ్రమలో కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందేనని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు, చేగుంట పరిసర గ్రామాల స్థానిక పర్మినెంట్ కార్మికులను ఢిల్లీ,చత్తీస్గడ్,జార?ండ్,రాష్ట్రాలకు అక్రమంగా బదిలీలను చేయడం విరమించుకోవాలని బదిలీలపై అక్కడికి వెళితే తమ భార్య పిల్లలను పోషించుకోవడం చాలా కష్టమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు బదిలీ చేసిన కార్మికులను వెంటనే వారి బదిలీలను రద్దు చేయాలని, కార్మికులను ఎప్పుడు బయటకు పంపియాలని ఆలోచనతోనే యాజమాన్యం ఉన్నదని కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ఎప్పుడూ కూడా ఆలోచన చేయడం లేదని వారన్నారు, అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, శాంతియుతంగా ఆందోళన చేపట్టినప్పుడే యాజమాన్యం దిగివచ్చి కార్మికులకు న్యాయం చేయాలని లేకపోతే కార్మికుల డిమాండ్ నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,జనరల్ సెక్రటరీ కుల్ల నర్సింలు, ట్రెజరర్ కుంట రాజ్ కుమార్,చవాన్ సురేష్ కుమార్, శ్రీనివాస్, నవీన్ యాదవ్, పెద్దకృష్ణ, సునీల్, పాస్వాన్, యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ శివప్రసాద్.

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 8చేగుంట మండలంలోని వడియారం, కర్నాల్ పల్లి, పోతన్ పల్లి, కసాన్పల్లి, గొల్లపల్లి, రాంపూర్, అనంతసాగర్, రుక్మాపూర్, ఇబ్రహీంపూర్, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏపీఎం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని తొమ్మిది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు క్వింటాల్కు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, మండల వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ పత్రాలు తేవాలని ఆయన తెలిపారు, రైతులు విక్రయించిన ధాన్యానికి మూడు నుండి నాలుగు రోజులలో నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు, రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్ శివప్రసాద్ ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీ ఓ నరేష్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఏవో హరి ప్రసాద్,సిసి లు శంకర్, రామస్వామి, శ్వేత, సి ఏ మనీషా, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామంలో రెండో ఎలక్షన్ బూత్ ఏర్పాటు చేయాలి



అక్టోబర్ 8 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండలం తుక్కాపురం గ్రామ నివాసి అయిన మెడబోయిన నరేష్ మాట్లాడుతూ మా గ్రామంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఒకటే ఎలక్షన్ బూతు ఏర్పాటు చేస్తారు,అలా చేయడం వలన గ్రామంలో ప్రజలు,వృద్ధులు,చిన్న పిల్లల తల్లులు,వికలాంగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు,ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో,ఒక్కటే ఎలక్షన్ బూతు ఉండడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారు,ఈ సమస్యను మండల అధికారులు గుర్తించి మా గ్రామానికి రెండో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని అన్నారు,

## గోల్డ్ మెడల్ సాధించిన గొల్లపెల్లి మండల విద్యార్థిని రమ్య



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 08 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన మిల్కరి రమ్య హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రెటెడ్ ఎం.ఏ చదివారు ఎం.ఏ గోల్డ్ మెడల్ తో పాటు ఆచార్య జీవి సుబ్రహ్మణ్యం మెమరియల్ గోల్డ్ మెడల్ దానితో పాటు ప్రతిష్టాత్మకమైన భారతీయ అలంకార శాస్త్రం సాహిత్య విమర్శలలో మొదటి స్థానం పొంది వారికి ఇచ్చే శ్రీ దార్ల అబ్బాయి మెమోరియల్ గోల్డ్ మెడల్ రావడం విశేషం వీటిని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు చైర్మన్ డా.కృష్ణ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జె.వి రావు చేతుల మీదుగా అందుకునారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ ఇంత గొప్ప అవార్డులు నేను అందుకున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు.

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్న కి జన్మదిన శుభాకాంక్షలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న మా గౌరవనీయులైన శాసనసభ్యులు జయవీర్ రెడ్డి అన్న కి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీ జీవితంలో ప్రతి రోజూ ప్రజల ఆశీర్వాదాలతో ఆనందం నిండిపోవాలి ప్రజాసేవ అనే పవిత్ర ధర్మాన్ని జీవిత లక్ష్యంగా ఎంచుకున్న మా నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు, మీరు చేసిన సేవలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలవాలి. మీ నాయకత్వం మా ప్రాంతానికి మార్గదర్శకం. మీ పుట్టినరోజు సందర్భంగా మీరు ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము గడ్డం సాగర్ రెడ్డి



## ఘనగా ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంనాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు గౌరవనీయులు కుందూరు జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ పేర్ల బాలు, మామిడాల రవికుమార్ ల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సూచనల మేరకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, కరెంట్ అఫైర్స్ మంత్లీ మ్యాగజిన్ మెటీరియల్ విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, అభి, శ్రీనివాస్, ఇరాటి విజయ్ కుమార్, మధు యాదవ్, శేఖర్, అనిత, శ్రావణి, మమత, కావ్య మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎన్నికలకు సర్వం సిద్ధం: శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఎన్నికలకు సర్వం సిద్ధం అయిందని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అధ్యక్షతన జడ్పిటిసి, ఎంపీటీసీల ఎన్నికలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ని దృష్టిలో ఉంచుకొని ప్రతి అధికారి బాధ్యత రహితంగా వహించాలని సూచించారు. పోలింగ్ బూత్ ల గదులను శుభ్రంగా ఉంచాలని, మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని, మూత్ర శాలలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలు అన్ని గదులలో వచ్చే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న బ్యానర్లను తొలగించాలని కోరారు. నార్సింగి ఏసీపీ వెంకటరమణ గౌడ్ పోలింగ్ బూతుల పరిసరాలను పరిశీలించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఫుట్ పాతులపై ఉన్న చిన్నచిన్న దుకాణాలు రోడ్డుకు దూరంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రిటర్నింగ్ ఎన్నికల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ సురేందర్, సీఐలు శ్రీనివాస్ గౌడ్, వీరబాబు గౌడ్, మండల అధికారులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి కెహెచ్ ఆర్ ఆర్థిక సహాయం

అక్టోబర్ 8 మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలంకొరటికల్ గ్రామంలో బీఆరెస్ కార్యకర్త పల్లపు హరీష్ అనారోగ్య కారణంగా మరణించాడు,వారి కుటుంబాన్ని కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి సహాయంతో 5000/- రూపాయలు వారి కుటుంబానికి అందించారు,ఈ కార్యక్రమంలో బీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు,సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, శివరాత్రి అశోక్,సీనియర్ నాయకులు లక్ష్మణ్, అశోక్,సిద్దయ్య, శ్రీనివాస్,ఎల్లయ్య, మహేష్, మహేష్,స్వామి, విజయ్,విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు,

## స్థానిక ఎన్నికలలో సమర్థులను ఎన్నుకోండి తొర్ర విష్ణు

అక్టోబర్ 8 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త,విద్యావేత్త తొర్ర విష్ణు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకోసం పనిచేసే సమర్థవంతమైన నాయకున్ని ఎంపిక చేసుకోవాలని ఓటర్లను కోరారు,పొద్దుగాళ్ల లేచిన దగ్గర నుంచి ఉద్దేర మాటలు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే వ్యక్తులు మనకి అక్కరకు రారు అని



అన్నారు,మనకి ఆపద వస్తే కుటుంబ పెద్ద లెక్క మన కోసం నిలబడే మనసున్న మారాజును ఎంపిక చేసుకోవాలని అన్నారు,చెడు అలవాట్లు ఉన్న వ్యక్తులను రాజకీయాల నుంచి మీరే బహిష్కరించాలని కోరారు, అవినీతి పరుడు,అత్యాశ పరుడు లీడర్ గా ఎదుగాలేదని,అలాంటి వారికి మీ అమూల్యమైన ఓటుని వేసి అందలం ఎక్కించవద్దని అన్నారు,ప్రజాశ్రేయస్సే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తులకే పట్టం కట్టాలని అన్నారు, కాబట్టి ప్రజలారా తస్మాత్ జాగ్రత్త రాజకీయ రాబందులను గుర్తించండి, వారిని రాజకీయాల నుంచి తరిమివేయండి,ఓటు మీదే గెలిపించే సీటు మీదే,వాళ్లకి గుణపాఠం నేర్పే గునపం మీరే ఆలోచించుకోండి,అసలైన సేవకుణ్ణి ఎన్నుకోండని ప్రజలను కోరారు,

## అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, పత్తి
# అయోమయంలో రైతులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలో అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంట నేలకొరిగి, అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోత దశలో ఉన్నప్పుడు వర్షాలు కురవడం వల్ల, పంట నూర్పిడికి సిద్ధంగా ఉన్న వరి చేలు ఒరిగిపోయి, వడ్లు రాలిపోతున్నాయని, రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. భారీ వర్షాల వల్ల పత్తి పంటకు తీవ్ర నష్టం జరుగుతుంది, కోత సమయానికి వర్షం వస్తే పత్తి కాయలు తడిసి, రంగు మారి, కుళ్ళిపోతాయి. దిగుబడి తగ్గి, పత్తి నాణ్యతను దెబ్బతీసి, పంట మొత్తం నాశనం అయ్యేలా చేస్తుంది, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటారు. ఎంతో శ్రమించి, పెట్టుబడులు పెట్టినా వర్షాల కారణంగా పంట నష్టపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు
# స్వీకరించిన రమాదేవి



మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లాజిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా రమాదేవి బుధవారం రోజున పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రమాదేవి ప్రస్తుతం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులుగా పని చేస్తున్నారు.



## బిజెపి,ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల
# దిష్టిబొమ్మ దహనం

మనసాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీంధర్ జిల్లా అధ్యక్షులు జన్ను రవి అండర్ బ్రిడ్జి జీపుల అడ్డ వద్ద మను దిష్టి బొమ్మ ను దగ్ధం చేసి వారి ఇరువురు మాట్లాడుతూ...మొన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసరడం ద్వారా భౌతిక దాడి చేసిన ఘటనను దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తోంది.ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై చేసిన చర్య కాదుభారత రాజ్యాంగంపై,స్వతంత్ర న్యాయ వ్యవస్థపై,ప్రజాస్వామ్య విలువలపై నేరుగా జరిగిన దాడి.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే తీర్పులు ఇచ్చారు.ఆయనపై దాడి చేయడం దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే కుట్ర,న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే ప్రయత్నం కావున వెంటనేఈ ఘటనకు ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలి.వరస సంఘటనలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్న విష సంస్కృతి వల్లే దేశ ప్రజల మధ్య విద్వేషాలు పెరుగుతున్నాయి.ఈ దాడి దేశ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్రలో భాగం ప్రజలందరూ ముక్తకంఠంతో ఈ దాడిని ఖండించాలని పిలుపు నివ్వడమైనది.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి జాన్ పాల్,గుండె బద్రి,దామర కృష్ణ,మస్కసుధీర్,యాదగిరి,దస్రు నాయక్,సువర్ణ,తాళ్లపల్లి రహేలా,తాటికొండ స్వాతి,తంగళ్ళపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ పై మండిపడ్డ గుర్రంపోడు
# దళిత సంఘం నాయకులు




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ మాదిగలు అంటే అంత చులకన భావం ఉండడం ఎంతవరకు సమంజసమని పొన్నం ప్రభాకరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్మన్ ను దున్నపోతు అనాల్సిన అవసరం ఏముంది అసలు ఎందుకు అనాల్సి వచ్చింది అన్నారు. పొన్నం ప్రభాకర్ అన్న వ్యాఖ్యలకు మంత్రి అట్లూరి కంట తడపెట్టే అంతలా బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల తరఫున ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అట్లూరిపై ఈగ వాలిన ఊరుకోమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేని శ్రీనివాస్ మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ కొమ్ము హరికుమార్ మాదిగ, బొంగరాల శ్రీనివాస్ మాదిగ, పోలేని నరసింహ మాదిగ, దున్న ఈదయ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాల విక్రయ
# ముఠా అరెస్ట్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 8 హైదరాబాద్ నగరంలోకి అక్రమంగా కంట్రీమేట్ పిస్టల్స్ తీసుకువచ్చి అమ్ముతున్న ముఠాను స్పెషల్ క్రైమ్ టీం చాకచక్యంగా అరెస్టు చేసింది. కంట్రీమేట్ పిస్టల్స్ అక్రమ మార్గంలో ఝూర?ండ్ నుండి తీసుకువచ్చి నగరంలో అమ్ముతున్న ఝూర?ండ్ చెందిన విజయ్ యాదవ్ బంటి కుమార్ యాదవ్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు నిందితులు నగరంలోని వైన్ షాపులలో ఫ్రూట్స్ విక్రేతలుగా పనిచేస్తూ ఆయుధాలను అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు నిందితుల నుండి జీరో పాయింట్ సెవెన్ ఎం ఎం దేశీయ పిస్టల్ 2 స్మార్ట్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు తెలిపారు.




## తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన
# శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన, బి శివధర్ రెడ్డిని బుధవారం ఆయనకార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి రాష్ట్ర నాయకులు,ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్.



# యాచారంలో కాంగ్రెస్
# బాకీ కార్డుల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలతో మమేకమయ్యారు.ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్నబాకీనివిడమర్చిమహిళలకు,రైతులకు,యువతకు ఎంత బాకీ పడిందో తెలియజేశారు. ప్రజా పాలన పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు,ముఖ్యంగా మహిళలు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్,పాచ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ, సత్తు వెంకట రమణారెడ్డి,మాజీ సర్పంచులు డాక్టర్ రాజు నాయక్,ఎండి హబీబుద్దీన్,నాయిని నర్సిరెడ్డి, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, శ్రీనివాస్ చారి, మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి, కాజు భాయ్, బొల్లంపల్లి వెంకటేష్, మండలి గోపాల్, నిట్టి బీరప్ప, కొల్లూరు శివ, జోగు అంజయ్య, జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూ -వరులను ఆశీర్వదించిన
## మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం,హాలియా పట్టణం,పేరూర్ రోడ్, కే ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ పేరూరు గ్రామంకీ. శే, గుమ్మ గోపయ్య-మంగమ్మ కుమారుడు శంకర్ యాదవ్ - రూప వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూ - వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, చేగొండి కృష్ణ యాదవ్, 12 వ వార్డు ఇంచార్జ్ మాతంగి కాశయ్య,మాజీ దేవాలయం చైర్మన్ రాయణబోయునా రామలింగయ్య, పట్టణం యూత్ అధ్యక్షుడు పగడోజు సైదా చారి, మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జగన్
# సేవలు అవసరం
## వైయస్ అభిమాని బొడ్డు ప్రవీణ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట వైయస్సార్ సిపి పిరాజ్యసభ సభ్యులు తిరుమల తిరుపతి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి నివాసంలో వైయస్సార్ అభిమాని బొడ్డు ప్రవీణ్ కలిసి తెలంగాణలో పార్టీ గురించి చర్చించామని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణలోని స్థానిక సంస్థల ఎలక్షన్లు జరిగె అంశాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు, వైయస్సార్ అభిమానులు తెలంగాణలో లక్షలమంది ఉన్నారని వారిని జగనన్న గుర్తించి రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు కల్పించాలని కోరారు, వైఎస్ఆర్ కుటుంబం అంటే ఒక నమ్మకం ఆ నమ్మకంతో గత 15 సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో వందలాది సేవా కార్యక్రమాలు చేశా నని చేసిన డాక్యుమెంటరీని వైవి సుబ్బారెడ్డికి చూపించి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి వివరించాలని కోరారు, రాబోయే రోజుల్లో కష్టపడ్డ వారికి గుర్తింపు వస్తుందని సుబ్బారెడ్డి ధైర్యాన్ని ఇచ్చారు.



## ప్రైమ్9 న్యూస్ ఛానల్ కు అభినందనలు తెలిపిన

# శివరాజ్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ప్రజల అపూర్వ ఆదరణతో ప్రైమ్ 9 న్యూస్ 3 మిలియన్ సబ్ స్క్రైబర్స్ పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ శివరాజ్ యాదవ్ వారి కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రైమ్ 9 న్యూస్ యాజమాన్యానికి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.వాస్తావాలను ప్రజల ముందుంచడంలో ముందడుగు వేయాలని... నిజాలను నిర్భయంగా విలువలతో కూడిన వార్తలను ప్రసారం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మీడియా మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.



## మొదటి స్థానంలో నిలబడ్డారు

# కబడ్డీ విద్యార్థులు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 08 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు జగిత్యాల కేంద్రంలోని వివేకానంద మినీ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా లెవెల్ కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకొని ప్రేక్షకుల కబడ్డీ కబడ్డీ అభిమానుల హృదయాలను గెలుచరు. గొల్లపెల్లి మండల విద్యార్థులు మొదటి స్థానంలో కబడ్డీ ఆటలో నిలబడ్డ విద్యార్థులను హెచ్ఎంలు,మండల శాఖ విద్యాధికారి రాజన్న, విద్యార్థులను పి.టి ఉపాధ్యాయులు అభినందించినారు.ఈ పోటీలలో ప్రేక్షకులు కబడ్డీ అభిమానులు తల్లిదండ్రులు కబడ్డీ పోటీ కోచులు తదితరులు పాల్గొన్నారు.

# బాకీ కార్డుల పేరుతో బిఆర్ఎస్ కొత్త నాటకం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:బాకీ కార్డుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త నాటకానికి తెరలేపారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి ఇంటికొక ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ లు, కేజీ టు పీజీ విద్య, పోడు భూముల పట్టాలు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ముస్లిం లకు రిజర్వేషన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఇచ్చారని, అవన్నీ అమలు చేశారో లేదో చెప్పాలని నిలదీశారు. ఏ పార్టీ అయినా ఎన్నికల ముందు ఇచ్చే హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని ఉద్దేశంతోటే ఇస్తారన్నారు. మిగులు రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అవినీతికి పాల్పడి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని అన్నారు. ఈ పథకాలు బిఆర్ఎస్ నాయకులకు కూడా లబ్ధి పొందారని. అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

# అంగన్వాడీ సెంటర్ 1 లో పోషణ వారోత్సవాలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని చౌడారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 1 సెంటర్ లో బుధవారం పోషణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశం లో పంచాయతీ కార్యదర్శి కన్నరాజు,టీచర్లు జగదాంబ,రేణుక,ఏఎన్ఎం వసంత,ఆశ,ఆయాలు, గర్భిణీలు,బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలంటే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బండ ప్రభాకర్ అన్నారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో నిరంకుశ,నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందన్నారు.అందుకు తెలంగాణ ప్రజానీకం గత ప్రభుత్వానికిగుణపాఠం చెప్పి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ను ఎన్నుకున్నారన్నారు.కాంగ్రెస్ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయంతో ఈ ప్రాంత అభివృద్ధిప్రధాత కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోజనగామ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామానప్రజలందరూ కూడా కాంగ్రెస్పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎలక్షన్ ఏదైనా కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉంటుందని బండ ప్రభాకర్ తెలిపారు.




# జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి మోడీ పాలన ప్రస్తుత పరిస్థితికి నిదర్శనం

మన సాక్షి గొంతుక గోదావరిరామగుండం పారిశ్రామిక ప్రాంతం.జూపాక శ్రీనివాస్ సిపిఐ ఎం ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిదేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయిపై సనాతన ధర్మం సిపిఐ ఎం ఎల్. ఎముసుగులో జరిగిన మనువాద దాడినీ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటి పార్టీ పెద్దపెల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజు.భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత,లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుంది.

ఈ దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ,ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదు.దీనికి ప్రత్యక్ష సాక్ష్యమే జస్టిస్ బి.ఆర్.గవాయిపై దాడి.జస్టిస్ బి.ఆర్.గవాయికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. ప్రజలంతా ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి జస్టిస్ బి.ఆర్ గావాయి పై జరిగిన దాడిని గమనించాలి. సనాతన ధర్మం ముసుగులో జరుగుతున్న ఇటువంటి అమానవీయ దాడులను ప్రజలంతా పోరాటాల ద్వారా ఎదుర్కోవాలని పిలుపునిస్తున్నాము

# మాజీ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ మృతి




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ ( 94) బుధవారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందారు.గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉండి హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. దివంగత లక్ష్మీనారాయణ జనగామ పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత రెండవ కౌన్సిల్లో సభ్యునిగా ఎన్నికయ్యారు.అప్పటి చైర్మన్ వెన్నం వెంకట నరసింహారెడ్డికి సన్నిహితులలో ఒకరిగా ఉండే వీరు పట్టణ అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం వహించారు.సామాజిక స్పృహ కలిగిన లక్ష్మీనారాయణ లయన్స్ క్లబ్ జనగామ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు.1976లో క్లబ్ ఆవిర్భావం నుండి సభ్యునిగా కొనసాగిన వీరు అధ్యక్షునీ వరకు బాధ్యతలు నిర్వహించారు.లయన్స్ సంస్థలో జీవిత సభ్యునిగా చేరారు.దివంగత లక్ష్మీనారాయణకు ముగ్గురు సోదరులు డాక్టర్ మారం లక్ష్మయ్య,మారం విజయకుమార్,మారం ఉపేందర్.కాగా ఆయనకు నలుగురు కుమారులు నరసింహమ్,శ్రీనివాసు, ప్రవీను,రవి.ఒక కూతురు ఉన్నారు.వీరి మృతి పట్ల పుర ప్రముఖులు,లయన్స్,ఆర్య వైశ్య నాయకులు అనేకమంది సంతాపం తెలిపారు.వీరి కుటుంబానికి సన్నిహితులైన 320హెచ్ జిల్లా మాజీ గవర్నర్ పబ్బా రవీంద్రనాథ్ గుప్తా హైదరాబాద్ నుండి వచ్చి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్తా ఆయన సహచరులతో కలసి లక్ష్మీనారాయణ పార్థివదేహం పై పుష్పగుచ్ఛాలు పెట్టి శ్రద్ధాంజలి ఘటించారు.వీరి మృతి పట్ల సంతాపము తెలిపిన వారిలో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్లు డా.డి.లవకుమార్ రెడ్డి,కన్న పరశురాములు,మాజీ కౌన్సిలర్ లు మహంకాళి హరిశ్చంద్ర గుప్త,ధర్మపురి శ్రీనివాస్,పోకల లింగయ్య, ఎర్రమల్ల సుధాకర్,పుర ప్రముఖులు ఫజ్జూరి గోపయ్య, జయహరి,కృష్ణ జీవన్ బజాజు,కుతాటి ఉప్పలయ్య, కాసం సుకుమార్,లక్ష్మి నర్సయ్య,నాగబండి రవీందర్, రామిని శ్రీనివాసులు,బుద్ధ రమేశ్,అల్లాడి ప్రభాకర్ రావు తదితరులున్నారు.

# నల్లవెల్లిలో గ్రామంలో పిడుగుపాటుకు విద్యార్థి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:పిడుగు పడి మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మనీష్ అనే విద్యార్థి 9వ తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం ఉరుముల మెరుపుల వర్షం రావడంతో పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరై రోధిస్తున్నారు.

# తుక్కుగూడలో మహిళ అదృశ్యం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 08:) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం: 08.10.2025 %-% తుక్కుగూడలో ఒక మహిళ అదృశ్యం ఘటనతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.గజ్జల శ్రీకాంత్ రెడ్డి (42,వ్యాపారి) ఫిర్యాదు ప్రకారం, అతని భార్య గజ్జల సంధ్య రాణి (32) 01.10.2025న యెల్లారెడ్డిగూడలోని కుటుంబ ఫంక్షన్ కు వెళ్ళారు. 03.10.2025న ఆమె ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు తెలియజేశారు.అయితే, 07.10.2025 సాయంత్రం 5:00 గంటలకు తుక్కుగూడ నుంచి ఫోన్ చేసి, ఇంటికి రాకుండా ఉంటానని చెప్పి కాల్ కట్ చేశారు.ఫిర్యాదు దారుడు ఆమెను పక్కన ఉన్న ప్రాంతాలు, బంధువుల దగ్గర వెతకడం విఫలమైంది. మిస్సింగ్ మహిళను గుర్తించడానికి పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మహిళ వివరాలు:ముఖం:రౌండ్,రంగు: తెల్లటి,ఎత్తు: 5'5",తెలుగు,హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలదు.ఫోన్ నంబర్: 9154037658

# కష్టాల్లో అండగా నిలుస్తున్న రామన్న...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన , ఇటీవల దసరా పండగ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన డిప్లమా విద్యార్థి కందుల అర్జున్ కుటుంబాన్ని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు యాదవ్ పరమర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి అండగా ఉంటానని హామీ ఇచ్చి,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారి తండ్రి కందుల గోపి , వీరి వెంట మామిడి ఐలయ్య, దత్రపులాజర్, గడ్డం అచ్చయ్య, కుమ్మరి సత్యనారాయణ, బుడిగ రామచంద్రం, కోక్కల కొండ లింగయ్య, నర్సింగా ఎల్లేష్, కో క్కలకొండ బాబు, నీల పాపయ్య, శ్రీపతి అనిల్ కుమార్, ఇతరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్..

మన సాక్షి గొంతుక/చేర్యాల సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామంలో ఐకెపి సెంటర్ ను చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి వడ్లు అమ్మకూడదని, కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు భాను, రైతులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త గద్ధాల విమలను పరామర్శించిన

మన సాక్షి గొంతుక గోదావరిపెద్దపెల్లి జిల్లా అంతర్గామ మండలం బ్రాహ్మణ పల్లి. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లి ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగి గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త గద్ధాల విమల గారిని ఇంటి వద్ద పరామర్శించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ విమల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని దేవునిని ప్రార్థించారు. పార్టీ కార్యకర్తలు ప్రజల కోసం చేసే సేవను మరువలేనివాని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గుర్తుచేస్తుంటారని వారు పేర్కొన్నారు. కష్టసమయంలో కార్యకర్తలకు అండగా నిలబడడం కాంగ్రెస్ నాయకత్వం యొక్క పరంపరగా ఉందని తెలిపారు. ఆమె మాట్లాడుతూ "పార్టీకి బలమైన ఆధారం మీలాంటి నిజాయితీ గల కార్యకర్తలే. మీకు ఎప్పుడూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తోడుగా ఉంటారు. త్వరగా కోలుకొని మళ్లీ ప్రజల సేవలో చేరాలి" అని ప్రోత్సహించారు. మనాలి ఠాకూర్ గ్రామంలోని స్థానిక మహిళలతో, కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. మనాలి ఠాకూర్ మానవతా దృక్పథం, కార్యకర్తల పట్ల చూపిన ఆదరాభిమానాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి దుర్మార్గమైన చర్య



తిరుమలాయపాలెం అక్టోబర్ 8 //మన సాక్షి గొంతుక//భారత ప్రజాస్వామ్య ఆత్మ ప్రతిభంబించే న్యాయ క్షేత్రం మన సుప్రీంకోర్టు అక్కడే తీర్పులు వ్యాఖ్యలు దేశనికి దిశా నిర్దేశం చేస్తాయి. అలాంటి ప్రదేశంలో ఏకంగా ప్రధాన న్యాయమూర్తి మీద దాడికి పూనుకోవడం అంటే. అది మన దేశ ప్రజాస్వామ్య హృదయాన్ని గాయపరచడమే. రాకేష్ కిషోర్ అనే న్యాయవాది చీఫ్ జస్టిస్ పై బీర్ గవాయ్ పై బూటు విసరడానికి ప్రయత్నించడం కేవలం ఒక వ్యక్తిగత ఆవేశమే కాదు, ఈ దేశ న్యాయ వ్యవస్థ, స్వతంత్రతపై రాజ్యాంగ విలువలపై చేసిన దాడి. సోమవారం జరిగిన ఈ అమానుష ని ఒక ప్రణాళిక బద్ధమైన రాజకీయ మానసికతకుడు ప్రతిబింబంగానే అర్థం చేసుకోవాలి. దేశంలో స్వతంత్ర సంస్థలను క్రమంగా బలహీనపరిచే ఒక రాజకీయ ధోరణి గత కొన్నిళ్ళుగా ఒక పద్ధతి ప్రకారం సాగుతుంది. మన ప్రజాస్వామ్యపు ప్రతి స్తంభాన్ని బీటలు వాడితే ప్రయత్నాలు ఒక విధానంగా అమలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు ఇటీవల ప్రభుత్వ నిర్ణయాలపై చేసిన కొన్ని వ్యాఖ్యలు, తీర్పులు, పాలకవర్గంలో అసహనాన్ని రేకెత్తిస్తున్నాయి. అదే అసహనం ఇప్పుడు ఇలాంటి అగత్యాలకు దారితీస్తుంది. నాటి గాడ్సే నుండి నేటి రాకేష్ కిషోర్ వరకు ఇదే రీతి, ఇదే, ఇవి వ్యక్తిగత ఆసనాలు కాదు వ్యవస్థీ కృత అసహనాలు, ఈ ఘటనల వెనక ఒక చీకటి ఉంది అది ఈ దేశ లౌకికవాద హృదయం పై దాడి చేస్తుంది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన లౌకికవాద హామీని సవాలు చేసే చర్య ఇది. న్యాయస్థానం ధర్మసభ కాదు అది రాజ్యాంగబద్ధమైన న్యాయసభ కానీ ఇక్కడ మత భావాలు మోత మోగించాలని ప్రయత్నాలు మహా ప్రమాదకరమైనవి. నిజానికి దేవాలయ విగ్రహ పునప్రతిష్టపై సిజెఐ గవాయ్ చేసిన వాక్యాలు చట్టపరమైన విషయాన్ని మాత్రమే సూచించాయి. ఆర్కియాలజికల్ సైట్ ఏ ఎన్ ఐ అనుమతి అవసరం అన్న సారాంశాన్ని విష్ణువుపై దూషణగా చూపించి సోషల్ మీడియాలో విద్వేషప్రచారం నడిపించారు. ఇప్పుడు ఆ విషయం కోర్టు నడిబొడ్డుకు చేరి ప్రధాన న్యాయమూర్తి పైకి బూటు విసిరేంత దిక్కారానికి దారితీసింది. ఒక ఆర్కియాలజికల్ సైట్ లో పునప్రతిష్ట పై అభిప్రాయం వ్యక్తం చేయడం పూర్తిగా న్యాయపరమైనది కానీ దాన్ని సనాతనంపై దాడిగా చిత్రీకరించడం పాసిస్తూ మానసికత లక్షణం.



## మధిర వ్యవసాయమార్కెట్ యాడ్ నందు డిజిటల్ సర్వే..

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర నియోజకవర్గ ప్రతినిధి మంద అశోక్

మధిర వ్యవసాయ మార్కెట్ యాడ్ అభివృద్ధిలో భాగంగా గౌరవ భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం మధిర మార్కెట్ యార్డ్ నందు ఈరోజు మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే (ట్రోపో గ్రఫీ) నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్,ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా,నాయకులు సూరంశెట్టి నాగభూషణం,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, పత్తేపురుపు సంగయ్య,ఆవల కిరణ్,షేక్ జానీ భాష,నన్నపనేని రామారావు తదితరులు ఉన్నారు.




## మతోన్మాద రాజకీయాలను యువత తిప్పి కొట్టాలి

తిరుమలాయపాలెం అక్టోబర్ 8, //మన సాక్షి గొంతుక//మతోన్మాద రాజకీయాలు తిప్పికొట్టే విధంగా యువత ఉద్యమాలకు రావాలని, రాజకీయాలు చేయాలని భారత ప్రజాతంత్ర యోజన సమైక్య //డివైఎఫ్ఐ//తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్ పిలుపునిచ్చారు.... మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో డివైఎఫ్ఐ పాలేరు డివిజన్ 13వ మహాసభలు రాసాల నవీన్, మాచర్ల రాజశేఖర్, తోట నరేష్ రెడ్డి, భూక్య వనజ అధ్యక్ష వర్గంగా ఉండగా ఈ మహాసభకు ముఖ్య వక్తగా హాజరైన షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం యువతను తప్పిదారు పట్టిస్తూ మతోన్మాద రాజకీయాలకు నడిపిస్తుందని, ముస్లింసు క్రిస్టియన్స్ బౌద్ధులు ఇస్సాకులు పైన రెచ్చగొట్టే విధంగా యువతను ప్రేరేపిస్తుందని ఈ మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు యువత చైతన్యం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ మహాసభ ప్రారంభోత్సవ సూచికగా డివైఎఫ్ఐ జెండాను సీనియర్ నాయకులు పొన్నం మురళి ఆవిష్కరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో నిర్మించబోయే పోరాడి గురించి చర్చించడం జరిగింది. పదికిపైన తీర్మానాలు మహాసభ ఆమోదించింది. అనంతరం 28 మందితో నూతన కమిటీని 13 మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో డివిజన్ నాయకులు దిండు మంగపతి వంకత్తుల ప్రతాప్, చీర్ల చక్రి, నిమ్మల జగదీష్, కణతాల వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, ఉరడి చంటి, సిద్ధు, అరవింద్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్, వరుణ్, పల్లి శ్రీను, తో పాటుగా మరో 150 మంది పాల్గొన్నారు. బింగి రమేష్,పిండి ప్రోలు గ్రామ నాయకులు దొండెటి నిర్మలరావ్, బాబు, పద్మనాభల సుధాకర్, నాగాటి సురేష్, పప్పుల ప్రసాద్, పప్పులు ఉపేందర్, నెరసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం బుధవారం రోజున కొప్పోలు ప్రాథమిక పాఠశాలలో పోషన్ మాసం సందర్భంగా తక్కువ ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ గుర్రంపోడు సూపర్వైజర్ సువర్ణ అన్నారు. కిశోర బాలికలకు, తల్లులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపాలని, ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు

## కాకరవాయి బిఆర్ఎస్ లో పెరిగిన ఆశావాహుల జోరు..



తిరుమలాయపాలెం అక్టోబర్ 8 (మన సాక్షి గొంతుక ) తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి టిఆర్ఎస్ పార్టీలో జోరుగా పావులు ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీటీసీ పదవిని ఆశిస్తున్న ఆశావాహాలలో ఇప్పటివరకి తెరపైకి ముగ్గురు కార్యకర్తలు వచ్చినారు. సురిగి శ్రీకాంత్ కావ్య దంపతులు, గుండాల గణిత గంగయ్య దంపతులు, తాటి అనిత త్రిమూర్తులు దంపతులు బరిలో దింపేందుకు తెలిపినారు. కాకరవాయి ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీలో పూర్వపు కార్యకర్తలుగా పాటు యువత శక్తి గణనీయంగా పెరుగుతూ స్థానిక ఎన్నికల సమరానికి తాము కూడా సిద్ధంగా ఉన్నట్లు ఆశావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ప్రాంతీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ముగ్గురు అభ్యర్థులు బరిలో ఎవరు గెలుస్తారని ఆందోళన స్పష్టంగా ఉంది. యువ నాయకులు... పార్టీకి కొత్త రక్తాన్ని తీసుకువచ్చే దూరంలో పోటీ చేస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి పార్టీని అంటిపెట్టుకొని పార్టీలో బలమైన కేడర్గా ఉంటూ పార్టీ తరపున ఏ కార్యక్రమాట్కనా ముందుండే నడిపించే మేము సైతం ఈసారి ఎంపీటీసీ బరులో తెగేసి చెప్తున్నారు. పూర్వపు అనుభవం ఉన్న నాయకులు... అభ్యర్థి అనుభవం పార్టీ మద్దతు పరంగా నిలిచారు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి నాయకులు ఉద్యమ నాయకులుగా పేరు సంపాదించుకొని పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన వారు కూడా ఎంపీటీసీ బరిలో ఉండేందుకు సిద్ధపడుతున్నారు. ప్రస్తుత రాజకీయ వర్గాల విశ్లేషణలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతోందని అంశం ఇంకా స్పష్టంగా తెలియడం లేదు అయితే యువత శక్తిని గౌరవిస్తూ పార్టీ వైపుకు అనుగుణంగా ప్రాధాన్యత కల్పించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు కాకరవాయి గ్రామంలో. మరింత స్పష్టత చివరిలో ప్రతినిధి నిర్ణయం మరియు పార్టీ గైడెన్స్ ప్రకారం తేలనుంది స్థానిక ప్రజలు మరియు మద్దతుదారుల పరిస్థితిని గమనిస్తూ చివరి సమరానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఎన్నికలపై చిలక పరిణామాలు చేసుకో చోటుచేసుకునే నేపథ్యంలో కాకరవాయి గ్రామము నుండి ఎంపీటీసీ బరిలో బలమైన శక్తిగా ఉన్నటువంటి క్యాండిడేట్ ని దింపాల పార్టీ విధేయత పట్ల ఆదర్శంగా ఉండే యువతని తెరపై తెర మీదికి తేవాలా అనే అధిష్టానం చేస్తే అధిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపిస్తుందో వేచి చూడాలి.



## శంకర్‌పల్లిలో నేటి నుంచి జడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ: ఎంపీడీవో వెంకయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 9న ఉదయం గం. 10:30 నుంచి సాయంత్రం గం. 5 వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. చివరితేది 11న సాయంత్రం గం. 5 వరకు ఉంటుందన్నారు. చివరితేది 11న సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. 12న నామినేషన్ లు, 13న తిరస్కరింపబడిన నామినేషన్ అప్పీలు, 14న పరిష్కరణ, 15న నామినేషన్ ల ఉపసంహరణ మధ్యాహ్నం 3గంటలు ఉంటుందన్నారు. సాయంత్రం పోటీలో అభ్యర్థుల పేర్లు ప్రకటించి, 23వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ఓటు చోర్ గద్దె చోడ్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):దేవదాయ ధర్మాదాయ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా 23 వ డివిజన్ కొత్తవాడలో డివిజన్ ప్రెసిడెంట్ దామెర రాజ్ కమల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా ఇంటింటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఓట్ చోర్ చేసి బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వచ్చిందని అనేక రాష్ట్రాలలో ఎలక్షన్ కమీషన్ ను అడ్డుపెట్టుకుని ఏ విధంగా దొంగ ఓట్లను వేసుకున్నారో ఆధారాలతో సహా రాహుల్ గాంధీ నిరూపించి నరేంద్ర మోడీ మోసాన్ని దేశ ప్రజలకు తెలిసేలా చేసినదాన్ని ఈ రోజు వరంగల్ తూర్పులోని కొత్తవాడలో సంతకాల సేకరణ కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొండా శ్రీనివాస్,కొక్కుల సతీష్,యెలుగం సత్యనారాయణ,కలకోటి భాస్కరాచారి,బొల్లు సతీష్,ఎస్.కె హైదర్,మామిడాల నరేష్,ఈగ శ్రీధర్,ఎండి అదాం,తదితరులు పాల్గొన్నారు.